
# అపార్థాల నీడల్లో



రసరాజు

ఆ రోజు భాను ప్రవర్తన నాకు వింతగా కనిపించింది.

"మీరో సారి నిలబడాలి." గుంటూరు నుంచి వచ్చీ రాగానే ఈ డైలాగ్ పేల్చింది భాను.

అర్థం కాలేదు నాకు.

"నిలబడండి." గోముగా అడిగింది.

వ్రాస్తున్న కథను పక్కకు పెట్టి భాను కళ్ళలోకి అయోమయంగా చూస్తూ నిలబడ్డాను.

"అలా క్కాదు. కాళ్ళు రెండూ దగ్గరికి పెట్టాలి." అలాగే ఆమె చెప్పినట్లే నిలబడ్డాను.

బాగ్‌లోంచి రెండు ఏపిల్స్ తీసి నా చేతిలో పెడుతూ, కాళ్ళకు నమస్కరించింది భాను.

"ఇదేమిటే?! నే నేమైనా దేవుణ్ణి అనుకున్నావా?" అర్థంకాక అడిగాను.

"మీరు నిజంగా దేవుడే!"

భాను భక్తి భావం నన్ను ఉక్కిరి బిక్కిరి చేసింది. భగవంతుడికీ, భర్తకీ అట్టే బేధం లేదని ఆమె అంతరార్థం అనుకుంటాను.

ఆ రాత్రి—

దగ్గరగా కూర్చుని భోజనం వడ్డించింది భాను. గుంటూరు గోంగూరతో పాటు వంకాయ—బడావీ వడ్డించింది. కాకరకాయ పులుసు, జీడిపప్పు హల్వా ఎదురుగా పెట్టింది. అవన్నీ నా కిష్టమైనవే

ఇన్ని రుచుల సమ్మేళనం డైనింగ్ టేబిల్ ముందు కనిపించేసరికి. విశాఖలో నేను పాల్గొన్న ఉగాది కవి సమ్మేళనం గుర్తుకు వచ్చింది.

భాను ఎందుకింత ఆర్భాటం చేసిందో, ఈ ప్రత్యేకాభిమానానికి నాంది ఎక్కడ ఉందో నా కెమాత్రం బోధ పడలేదు. భాను—పేరు పేరునా అన్నీ బతిమాలి తినిపించింది.

పక్కపొడి నములుతూ బయటికి వచ్చి కొబ్బరి చెట్ల క్రింద ఈజీచెయిర్లో కూర్చున్నాను.

భానులో కలిగిన ఈ పరిణామం గురించే నా మనస్సు పదేపదే ఆలోచిస్తోంది. అసలో ఎంతు

# వైద్యవిజ్ఞానం

# వృద్ధాప్యం

తాతయ్య భగవద్గీత చదువుకుంటూ వాకిట్లో తిష్ట వేసుకు కూర్చున్నాడు. నడుము వంగిపోయిన ముసలవ్వ కర్ర పొడుచుకుంటూ, కళ్ళు చికిలించుకుంటూ నడుస్తుంటే కాళ్ళూ, చేతులూ వణుకుతుంటాయి. మాట్లాడుతుంటే తొస్సుపోయే బోసినోరు పసిపాపల బోసి నోటిని సరిపోలే ఎండు ముసలితనం అది. ఈ వార్ధక్యంలో ఆరోగ్యం చెడి, మంచాన పడితే పువ్వుల్లో పెట్టి పూజించే పుత్ర రత్నాలు కొందరు ఉంటారు. ఈ యాతన పడలేక విసుక్కుని, తిట్టి దీపారపోసే కొడుకులూ, కోడళ్ళూ కూడా కొందరు ఉండకపోరు. కాబట్టి వృద్ధాప్యంలో కూడా ఇతరులచేత చిక్కక స్వయంగా తమ పనులు తామే చక్కబెట్టుకోవటానికి తగిన ఆరోగ్యాన్ని రక్షించుకోవటం చాలా అవసరం.

## ధాతువృద్ధి, ధాతుక్షయ

తల్లి గర్భంలో పిండోత్పత్తి అయినప్పటినుంచీ మానవుడు మరణించే దాకా ఉండే జీవ ప్రక్రియల ధారావాహినిలో అభివృద్ధి దశ, క్షయదశ రెండుకొవల వంటివి. అభివృద్ధి పిండోత్పత్తి అయినప్పటి నుంచే ప్రారంభమై యౌవనాంతందాకా జరుగుతుంది. పరిమాణం పెరుగుతుంది. ధాతువృద్ధి జరుగుత ంది. శరీర ప్రక్రియల చురుకుదనం హెచ్చుతుంది. అవయవాల ధర్మాలు చక్కగా కొనసాగుతాయి. వయసు మళ్ళే కొద్దీ, వార్ధక్యం వచ్చే కొద్దీ క్షయదశ ప్రారంభమవుతుంది. పరిమాణం తగ్గుతుంది. శరీర ప్రక్రియల చురుకుదనం మందగిస్తుంది. అవయవాల ధర్మాలకు అంతరాయాలు కలుగుతాయి. ధాతువృద్ధీ, ధాతుక్షయా ఒకదానికొకటి సన్నిహితమైన సంబంధం కలవే సుమండీ!

## వార్ధక్యానికి వాయిదా

మరణానికి ముల్లేనే వార్ధక్యం నుంచీ కూడా ఏ మానవుడూ తప్పించుకోలేడు. అయితే, వార్ధక్యం ఫలితాలు అందరికీ ఒకే వయసులో రావు. కొందరు నలభై ఏళ్ళకే తల నెరిసి, జవసత్వాలుడిగి, ముసలి వారిలా కనపడవచ్చు. మరి కొందరు డెబ్బై ఏళ్ళకు కూడా ఇనప గుండ్లలా నవ యువకులలా ఉండవచ్చు. కాబట్టి, వృద్ధాప్యం ఫలితాలను వీలైనంతవరకూ వెనుకంజ వేయించటానికి అవసరమైన ఆరోగ్య విధులను పాటించడం మంచిది.

## శరీరంలో మార్పులు

వృద్ధాప్యంలో మన శరీరంలో కలిగే ముఖ్యమైన మార్పు లేమిటో తెలుసుగా? దేహంలోని నీరు ఇనికిపోతుంది: ధాతువులు ముడుచుకుంటాయి. చర్మం పొడిగా, పెళుసుగా, ముడతలు పడుతూ ఉంటుంది. చర్మం క్రింద దాచబడిన కొవ్వు పదార్థాలు కరిగి పోతాయి. అందువల్లనే ముడుకాళ్ళ ముసలివారు అస్థిపంజరాల లాగా తయారవుతారు. కాళ్ళూ, చేతులూ పటుత్వం తగ్గి వణుకు ప్రారంభ మవుతుంది. నడుము నిలవక వంగిపోవటం వల్ల కర్రను ఆధారం చేసుకుని నడవవలసి వస్తుంది. దంతాలు వూడిపోతాయి. ఆకలి మందగిస్తుంది. తినే ఆహారం పరిమాణం తగ్గిపోతుంది. వార్ధక్యపు బోసినవ్వులూ తప్పటడుగులూ, అసహాయస్థితీ శైశవదశను జ్ఞప్తికి తెస్తాయి. నిజానికి ఇది జీవితంలో రెండో శైశవం లాంటిదే!

## చివరికి మిగిలేది

ముసలితనంలో అన్ని అవయవాలచురుకుదనమూ తగ్గుతుంది. గుండెలోనూ, రక్త నాళాలలోనూ క్రొవ్వు పదార్థాలు పేరుకుపోతాయి. రక్త నాళాల గోడలు లావెక్కి, బిగుసుకు పోతాయి. ఈ నాళాల లోని ద్వారాలు సన్నగిల్లుతాయి. రక్త ప్రసరణకూడా మందగిస్తుంది. శరీర ధాతువుల సహజ వ్యాధి

**డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి**

నిరోధక శక్తి దిగనాసిల్లుతుంది. క్రిమిజాలం శ్వాస కోశాలను సులువుగా ముట్టడించి జయించ గలవు. కొద్దిపాటి అస్వస్థతకే మనిషి మంచమెక్కే స్థితి వస్తుంది. రక్త ప్రసరణ వేగం తగ్గటం, గుండె ఆగిపోవటం సంభవిస్తాయి. మానవుడు కీర్తి శేషుడవుతాడు. అతని భౌతిక శరీరం నశిస్తుంది. కానీ అతని మంచి చెడ్డలు భూమిమీద శాశ్వతంగా నిలిచిపోతాయి.

కాబట్టి వార్ధక్యానికి వాయిదా వేయించి, మంచిని పెంచే ప్రయత్నంలో యౌవనపు శరీర బలాన్నీ ధీశక్తినీ వీలైనంత కాలం కాపాడుకోవటం మన కర్తవ్యం.

*

కింత అనురాగం కట్టలు తెంచుకుని ప్రవహించిందో వూహ కందడం లేదు. పైకి చూశాను.

పున్నమి చంద్రుడు పూల వెన్నెల కురిపిస్తున్నాడు.

కోనసీమలో వెన్నెల, కొబ్బరి నీళ్ళు నేను మరిచి పోలేను. అలాగే ఆ వెన్నెల్లో గంట వరకు కూర్చుండి పోయాను. వాచీ కేసి చూశాను.

పది.

వీధి తలుపుకి గడియ పెట్టి గదిలోకి నడిచాను.

చిందర వందరగా పడి ఉన్న కథ తాలూకు కాగితాల్ని ఒక్కొకటీ వరుస పెడుతూ కనిపించింది భాను.

'నా కళ్ళు నన్ను మోసం చేయడం లేదు కదా?' నాకు సందేహం కలిగింది.

భానుతో ఆ విషయమై ఇక నేనేమీ చర్చించ లేదు.

ఆ రాత్రి భాను నన్ను హత్తుకు పోయింది.

సమయం పన్నెండు దాటుతుంది.

నాకు నిద్ర రావడం లేదు.

కిటికీలోంచి బయటికి వెర్రిగా చూస్తూ కూర్చున్నాను.

దానికి బలమైన కారణం ఉంది.

భాను నిద్రలోకి జారుకుంటూ ఒక మాట విసిరింది.

ఆ మాట—

"మీరు మంచి కథలూ, నవలలూ ఇలాగే వ్రాస్తూ ఉండాలి." నే నా మాటని పిచ్చివాడిలా వింటూ ఉండిపోయాను. నమ్మలేని నిజంతో మళ్ళు తిరిగి పోయాను.

నే నేది వ్రాసినా అనాదరించే భాను—ఎందుకింతగా ఒక్కసారి మారిపోయిందో గ్రహించలేక పోతున్నాను.

నా రచనా వ్యాసంగానికి భాను ప్రోత్సాహం ఎప్పుడూ లేదు. కథలన్నా, నవలలన్నా ఆమె కారాలూ మిరియాలూ నూరుతూండేది.

నే నేది వ్రాసినా ఆమె ఏ మాత్రం ఇష్టపడేదే కాదు.

అసలు ఈ వ్యాసంగం అంటేనే ఆమెకు ఎలర్జీ. అందులో నా విషయంలో ఎప్పుడు చుక్క ఎదురుగా నిలబడటమే తప్ప చుక్కానిగా ఆమె ప్రవర్తించిన జాడలు లేవు.

అటువంటిది—

వ్రాసిన కాగితాల్ని భద్రపరచడం, రచనా వ్యాసంగాన్ని ప్రోత్సహించడం—ఈ రెండూ కలిపితే ప్రపంచంలో ఉన్న వింతలు మొత్తం తొమ్మి దేమో అనిపించింది.

• • •

భాను మా అక్క కూతురు.

పదవ తరగతి వరకు చదివింది.

ఈ కాలంలో పుట్టినా ఇప్పటి అభిరుచులూ, అలవాట్లూ ఆమెకు ఒంటబట్ట లేదు.

వంట ఇంటి కుందేలు జీవితాన్ని ఆమె అలవరుచుకొంది. నలుగురిలోకి రావడమంటే ఆమెకు తగని బిడియం. ఒకవేళ వచ్చినా గొంతు విప్పదు. వింటూ కూర్చుంటుంది.

ఉడుకుమోతు తనంలో అగ్రాసనం ఆవిడదే. సినిమాలూ, పత్రికలూ—ఇవేవీ ఆమెకు నచ్చవు. నా విషయమే చూద్దాం.

రెండు మూడుసార్లన్నా హెచ్చరించింది—ఈ బ్రహ్మరాతలు మానేయమని.

ఏ కళ అయినా సినిమారంగు పులుముకొంటేనే గాని, పై మెట్టు ఎక్కినట్లుగా భావించని ఈ రోజుల్లో నా నవలలు నాలుగువరకు ఆ రంగు పులుముకొని ప్రముఖ రచయితగా నాకు కావలసినంత పేరు తెచ్చిపెట్టాయి. భాను అప్పుడు కూడా ఆనందించలేదు.

అసలు ఈ హాబీ ఆమె కేమాత్రం నచ్చడం లేదు.

మరొక విషయం.

నన్ను చూడాలని ఎవరు వచ్చినా (అదే ఆడవాళ్ళయితే) వాళ్ళవేపు ఎగాదిగా చూసేది.

ఆమె కాస్త అందంగా ఉంటే చాలు—ఆరోజంతా కుంచించుకుపోయేది.

తలుపుచాటున నిలబడి, ప్రతిమాటా పొల్లుపోకుండా వింటుండేది. మధ్యలో ఎక్కడైనా నవ్వులు, చతురోక్తులు దొర్లితే ఆమె ఉండ చుట్టుకుపోయి, ఆ రోజంతా సీరియస్‌గా ఉండేది. కథలూ, నవలలూ పత్రికల్లో పడ్డప్పుడు అభిమానులు మా ఇంటికి వస్తూండేవారు. కాస్సేపు ఏదో పిచాపాటీ మాట్లాడుకొనేవాళ్ళం. ఒక ఉగాది రోజున ఫైనలియర్ డిగ్రీ చదువుతూన్న ముగ్గురమ్మాయిలు మా ఇంటికి వచ్చారు. రెండు గంటలైనా వారు కదలలేదు.

ఒక ప్రముఖ వారపత్రికలో వస్తూన్న నా నవలపై వారు చర్చ లేవదీశారు.

ఆ నవలను సినిమా తీస్తే బాగుంటుందని, ఫలానా పాత్రకు ఫలానావారు సరిపోతారని పాటకులే సూచిస్తూ ఉత్తరాలు వ్రాశారు.

ఆ ముగ్గురు కూడా అదే అభిప్రాయం వెలిబుచ్చారు. అందులో ఒక అమ్మాయి అడిగింది—"మీరు ఎవరినైనా ప్రేమించారా?" అని.

"అందర్నీ ప్రేమిస్తాను—ఒకర నేమిటి?"

"ఆ ప్రేమకాదు."

"ఐ సీ...పెర్సనల్ ఆఫైర్ అదేగా మీరడిగేది?"

ఆ అమ్మాయి అవునంటూ సిగ్గుగా తల వూపింది.

"మీ ప్రశ్నకు కారణం తెలుసుకోవచ్చా?"

"ఇప్పుడు వస్తూన్న నవలలో అరుణిమ, రవికాంత్ పాత్రల చిత్రణ చూస్తూంటే రవికాంత్ మీరేమోనన్న అభిప్రాయం కలుగుతూంది."

"అవునండీ!" రెండవ అమ్మాయి సమర్థించింది.

"ఎంతో అనుభవైకవేద్యంగా చిత్రీకరించారా పాత్రను."

మరో అమ్మాయి కూడా అదే అభిప్రాయం వెలిబుచ్చింది.

"మీరేం చదువుతున్నారు?" మూడవ అమ్మాయిని అడిగాను.

"బి. ఏ. లిటరేచర్."

"వ్రాసిన ప్రతి పాత్రనూ రచయిత అనుభవంతో ముడిపెడితే ఎలా? కొన్ని కొన్ని కల్పనలు నిజానికి అతి సన్నిహితంగా ఉండవచ్చు! అది అర్థం చేసుకొని, ఆ దృష్టితో వ్రాస్తే ఆ ముద్ర కనపడుతుంది."

భాను—వేడి వేడిగా పొగలు కక్కుతున్న నాలుగు కాఫీలు తీసుకువచ్చి మా ముందు పెట్టింది.

"ఈమె భాను—నా మిసెస్. ఈ ముగ్గురూ ఇక్కడే కాలేజీలో చదువుతున్నారు, భానూ!"

నమస్కార లాంఛనాలు నవెూదయ్యాయి.

"మీ రచనలంటే చాలా ఇష్టంగా చదువుతుంటాం, సార్! ఏదో ఒక సందేశం, ప్రయోజనం మీ కథల్లో కనపడుతుంటాయి."

"థాంక్స్!—"

ఆ ముగ్గురూ ఆటోగ్రాఫ్ తీసుకొని వెళ్ళిపోయారు. భాను వాళ్ళ వేపు ఒకటే వికారంగా చూసింది.

"భయం, సిగ్గు ఎంత మాత్రం లేవు—ఆడ పుట్టుక పుట్టి." కామెంట్ కూడా విసిరింది.

ఇదే ముహూర్తంలో సుమతి ప్రవేశించింది. సుమతి చేతిలో రెండు పత్రిక లున్నాయి.

"ఏం తల్లీ! అప్పుడే చదివేశావా?" సుమతి వంక అసహనంగా చూసింది భాను.

సుమతికి ఆ వక్రోక్తి అర్థం కాలేదు. సుమతి ఉండగానే పరిమళ వచ్చింది.

రాతిలో నాతి

ఫోటో: ఎస్. సుందర్‌బాబు (వందలవారు)



. . . . . . . . . .

"మీ 'విడాకులు' కథ చాలా బాగుంది, మామయ్యగారూ!" పరిమళ అభినందించింది.

"అంత బాగా వచ్చిందీ?!" అక్కసు ఆపుకోలేకపోయింది భాను.

"అందరికీ బాగానే ఉంటుంది—మీ అత్తయ్యగారికి మినహా!" ఈ మాట ఎదురుగా ఉన్న భానుని చూసే అన్నాను, కాస్త ఉడికించాలని.

భానులో ఉడుకుమోతుతనం రెప్పపాటులో ఉప్పెనలా ఎగసింది.

కంటికొనలు తడిశాయి.

సుమతి పరిమళ ఇదేమీ గమనించలేదు.

"అత్తయ్యగారు చాలా అదృష్టవంతురాలు! మాన్యుస్క్రిప్ట్‌లోనే హాయిగా కథలు చదువుకోవచ్చు." పరిమళ భాను అదృష్టాన్ని శిఖరానికి ఎత్తింది.

"ఆవిడకు అంత తీరిక కూడానా! అభిమానులు ఎవరు వస్తున్నారో, ఎందుకు వస్తున్నారో చూసుకోవద్దూ?" కొంచెం వ్యంగ్యం ఉపయోగించాను.

భానుకి ఒళ్ళు మండింది.

"ఏం పరిమళా! పని పాటూ లేదా ఇంటి దగ్గిర?" భానులో శ్రుతి మించి రాగాన పడుతున్న ధోరణి వ్యక్తమయింది.

"ఇదిగో, ఈ పుస్తకాలు తీసుకువెళ్ళు." సునీత తెచ్చిన పుస్తకాలు పరిమళ కిచ్చి పంపించేశాను.

సునీత కూడా పరిమళతో వెళ్ళిపోయింది.

ఆ పూట భోజనం వడ్డిస్తున్నప్పుడు భాను ముఖంలో మధ్యందిన గ్రీష్మ మార్తాండుడు కనిపించాడు.

ఎప్పుడూ నాకంత లెఫ్ట్—రైట్ ఇవ్వలేదు.

"మీరు ఈ రాతలూ, కోతలూ మానకపోతే నేను బతికేది లేదు— చెబుతున్నాను!"

"ఏమిటే — ఇప్పు డేమయిందని?"

"ఏం కావాలి? మీరు విడాకులు కథ వ్రాయడం, దానికి బాగా వచ్చడం, పలకరింపులూ, పకపకల కోసం వాళ్ళూ వీళ్ళూ రావడం, ప్రేమలూ, పెళ్ళిళ్ళూ మాట్లాడటం నేను చస్తే సహించేది లేదు. అసలు నేను అందంగా లేననేగా మీ బాధ?"

"చూడు, భామా! వాళ్ళంతా చదువుకున్నవాళ్ళు. వ్రాసిం దేదో చదివి అభిమానంతో మన ఇంటికి వస్తుంటారు. అవీ ఇవీ అడగడం వాళ్ళ కో సరదా. మంచిగా సమాధానం చెప్పడం మనధర్మం. అసలు ఎవ్వింతగా కంగారు పడిపోవడంలో అర్థం లేదు. పిచ్చి వేషాలు వేసే ప్రవృత్తి నాకు లేదు. ఎన్నో వ్రాస్తున్నాను. ఎందరో అభిమానిస్తున్నారు. అయితే నా భార్య నా కథ చదివి ఆనందించడం నాకు కావాలి. అస లా సరదా నీకు లేదు. నువ్వు



పెరిగిన వాతావరణం అటువంటిది. నలుగురిలోకీ రాలేవు. నలుగురూ ఇంటికి వస్తే అసహనంతో, అపార్థంతో మనసు పాడు చేసుకొంటావు. ఇది నువ్వు మానుకోకపోతే మన జీవితంలో మిగిలేది అశాంతే!"

ఈ మందలింపు, ఈ ప్రబోధం భానులో ఏ మాత్రం చైతన్యాన్నీ కలిగించవని నాకు తెలుసు, ఇన్‌ఫీరియార్టీ కాంప్లెక్స్ ఆమెలో అంతగా పాతుకుపోయింది.

* * * *

మైత్రేయి—నేనుపనిచేస్తున్నఆఫీసులోస్టెనోగా ఉంది. చాలా అందమైన అమ్మాయి. చురుకుగా ఉండేది. అయితే ఆమె వేషభాషలు, ఎప్రోచ్ నా కంతగా నచ్చేవికావు. అప్పుడప్పుడు మా ఇంటికి వస్తూండేది. నేనన్నా, నా రచనలన్నా ఆమెకు గౌరవం, అభిమానం ఉన్నాయి. నాతో చనువుగా ఉండేది.

భాను ఆరోజు గుడికి వెళ్ళింది.

భాను వెళ్ళిన పది నిమిషాలకు మైత్రేయి మా ఇంటికి వచ్చింది. ఫ్లాస్క్‌లోంచి కాఫీ పోసి ఆమె ముందు పెట్టాను. మైత్రేయి కాఫీ తాగుతూ అంది—"నేనంటే మీకా కిష్టమేనా?" అని.

మెదడు మీద దెబ్బ తీసినట్లయింది. ఆ మాటలో. ఈ ధ్వని ఆమె మాటలో ఎప్పుడూ కనిపించలేదు.

"ఎందుకిష్టం గాదు? రచయితగా నన్ను ప్రేమిస్తున్నప్పుడు, పాటకురాలుగా మిమ్మల్ని ప్రేమించడం నా ధర్మం కూడాను!"

"రచయిత, పాటకుడు—ఈ సంగతి కాదు నేను మాట్లాడేది."

"మరయితే మీ ప్రేమకి కొంత వివరణ అవసరం."

"స్త్రీకీ, పురుషుడికీ మధ్య ఉండే ఆకర్షణే నా ప్రేమకున్న నిర్వచనం. వ్యక్తిగతంగా మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మీ రచనల్ని ఆరాధిస్తున్నాను!"

కాస్సేపు మౌనంగా ఉండిపోయాను.

"చూడండి, మైత్రేయిగారూ! అసలా కోరికను పెంచుకొంటున్నారని నేనెప్పుడూ కలలో కూడా ఊహించలేదు. మన పరిచయం ఇలా పరిణమిస్తుందని నేను భావించి ఉంటే ఆ క్షణంలోనే మిమ్మల్ని క్షమించమని కోరి ఉండేవాణ్ని! ఇక ఆ ప్రస్తావన తీసుకొని రాకండి, దయచేసి."

"ఆదర్శాలూ, ఆశయాలూ— ఇవన్నీ వ్రాతల్లోనే. తప్ప ఆచరణలో శూన్యమన్నమాట."

"ఆ ఆదర్శం, ఆశయం ఉన్నవి కనకనే మీ కోరికకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. నాకు పెళ్ళి అయింది. నమ్ముకొన్న భార్య ఉంది. ఆమె కన్యాయం చేయడం నా ఆదర్శం కాదు. ఆమె అనాకారే కావచ్చు, కాని, నాకు కావలసింది ఆమె హృదయ సౌందర్యం—అది ఆమెలో పుష్కలంగా ఉంది. ఈ రచనల పేరులో అనుక్షణం తనకు కాకుండా ఎక్కడికి ఎగిరి పోతున్నానో అని ఆమె మనసు పాడుచేసుకొంటూంది. నిద్ర పోవడం లేదు. అదే నిజమైన అనురాగం. రోజూ గుడికి వెళ్ళేవాడి కంటే ఆ దారిని పోతూ, దైవదర్శనం చేసుకోవడానికి వీలు లేక పోతున్నడని బాధ పడే నమస్కరిస్తాడే నిజమైన భక్తుడు నా దృష్టిలో ఆ అభిమానం చాలు నాకు! ఏ పెళ్ళి కాని వాడో, భార్యపోయిన వాడో మిమ్మల్ని పెళ్ళి చేసుకొంటే అది ఆదర్శం అనిపించుకొంటుంది గాని, ఇది కాదు!"

మైత్రేయి ఒకసారి నా వంక చూసి, మౌనంగా మెట్లు దిగి వెళ్ళిపోయింది.

* * *

గ్రీష్మం!

ఎండమండిపోతూంది.

గదిలో ఉక్కగా ఉందని బయటికి వచ్చి కొబ్బరిచెట్ల నీడలో కూర్చున్నాను.

పరబ్రహ్మం — రెండు కవర్లూ, ఒక మనీ ఆర్డరూ అందించి వెళ్ళిపోయాడు.

కవరు చింపి లేఖ చదివాను.

గుంటూరు నుండి శైలబాల వ్రాసిన ఉత్తరం అది.

శైలబాల మా చిన్నాన్న గారి కూతురు.

"అన్నయ్యకు —

అభివాదాలు!

వదిన అమలాపురం క్షేమంగా చేరిందని తలుస్తాను. మా ఇంటి పక్క వాళ్ళు ముమ్మిడివరం వెళుతోంటే వదినను వాళ్ళతో పాటు బస్సెక్కించాను. అసలు నువ్వు కూడా వదినతో పెళ్ళికి గుంటూరు వచ్చి ఉంటే ఎంతో బాగుండేది. వదినకు ఇక్కడ ఒక ప్రముఖ రచయిత భార్యగా ఎంతో గౌరవం లభించింది. నీ అభిమాన పాటకులు చాలామంది ఉన్నా రిక్కడ. వదిన ఉన్న రెండు రోజుల్లోను ఆమెకు ఊపిరి సలపలేదు. నేను ఫలానా వారి శ్రీమతి అని పరిచయం చేయడంతో కథ మొదలయింది. వదిన — ముందు అలా పరిచయం చేయడానికి తీవ్రంగా అభ్యంతరం తెలిపింది. అయినా, నేను అలాగే పరిచయం చేశాను. మహిళా మండలి అధ్యక్షురాల్ని

దండల మార్పిడి

చిత్రం—నానిబాబు ( విశాఖపట్నం—4 )



సినీ ప్రైన్ చదవండి
సుప్రసిద్ధ సినిమా వార పత్రిక

సినిమా, టి.వి. టేప్‌రికార్డర్ల, మైక్‌సెట్లు ఇంకా
రేడియోల రిపేరింగ్ నేర్వండి
వృత్తి, ఉద్యోగములు పొందండి
తెలుగులో చదువగల, ప్రతి ఒక్కరు ఇంటివద్దే ప్రాక్టీస్ చేసికొనుటకు
[illegible] పుస్తకములు, విడి భాగములు పోస్టు లో పంపబడును. (ఆం ప్ర)
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] జిల్లా.

కామెర్లు, ఇతర లివర్ వ్యాధులను
అశ్రద్ధ చేయకండి—
ఇప్పుడే అతని లివర్ విషయమై జాగ్రత్తపడండి
అది చిరకాలము అతని ఆరోగ్యము
సరిగా కాపాడగలదు
మానవ శరీరంలో లివర్ ప్రధానమైన
జీర్ణకోశవంటిది. దానికి కలిగే పనివిబట్టి
అనేక మార్పులు చెందుతూ వుంటుంది.
తల్లి పాలువదలి, ఇతర ఆహారాలు
పిల్లలు తీసుకోవలసి వచ్చినపుడు
దానికి అసాధారణమైన పని కలుగు
తుంది. దీనికి తోడు పళ్లువచ్చే
టప్పుడు కలిగే హెచ్చుతగ్గులవల్ల,
ఆహారం సక్రమముగా పచనం కాకపోవడం
వల్ల సంభవించే మార్పులవల్ల లివర్
చెడిన ముదిరిన గుణములు రావచ్చు.
జిమ్మివారి లివర్ క్యూర్ పుష్టిని
చేకూర్చే టానిక్‌గా కూడా పని చేస్తుంది.
లివర్‌ను ఆరోగ్యంగా వుంచుతుంది.
జిమ్మీవారి
లివర్‌క్యూర్......





పిల్లల లివర్ స్ప్లీన్
వ్యాధులకు

అతని లివర్ పరీక్ష చేయించండి.
జిమ్మీవారి డాక్టర్ ప్రతినెలా మీ
సమీపంలో గల పట్టణానికి వస్తారు.
ఆయన పర్యటన కార్యక్రమం
కోసం వ్రాయండి.

JV.3 TE

జిమ్మి ఫార్మస్యూటికల్స్
68, రాయపేట హైరోడ్డు, మద్రాసు-4 ఫోన్ నెం. 72589


శారదగారు నీ అభిమాన పాఠకురాలు—మా పక్క వాటాలోనే ఉంటున్నారు. ఆ రోజు వాళ్ళ సమావేశానికి వదినను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. వదిన అంగీకరించలేదు. నేనే బలవంతం చేసి తీసు కెళ్ళాను. ఆమెకు ఎంతో గౌరవం జరిగిం దక్కడ.

ఆరాత్రి —

పన్నెండుగంటలు ఆ ప్రాంతంలో ——వదిన అనుకోకుండా అనారోగ్యానికి లోనయింది. కడుపు నొప్పితో మెలికలు తిరిగి వాంతులు కూడా చేసు కొంది. శారదగారు అప్పటికప్పుడు కారు తెప్పించి డాక్టరు ఇంటికి తీసుకు వెళ్ళారు. నీ పేరు చెప్పి, వచ్చిన విషయం డాక్టర్‌కి వివరించారు. డాక్టర్— హాస్పిటల్‌కి వచ్చి ఎంతో శ్రమ తీసుకొని వదినకు వైద్యం చేసి, విషమ పరిస్థితి దాటి పోయిందని చెప్పారు. స్టూడెంట్ కెరీర్లో నీ అభిమాన పాఠకుడట. ఆయన అంతకుముందు రోజే ఆయన మైనర్ ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకొంటున్నారని తెలిసింది. అయినప్ప టికీ స్వయంగా ఆయనే వచ్చి, ఎంతో ఆత్మీయ తను కురిపించారు.

వదినకు ఆదరణ పూర్వకమైన సందర్భాలన్నీ ఎంతో తృప్తినీ, ఆనందాన్నీ కలిగించాయి.

'ఆణిముత్యం లాటి నీలా అన్నయ్యను అపార్థం చేసుకొన్నాను. రచయితగా ఆయన చాలా గొప్ప వారు. ఇక్కడికి రావడానికి ముందు రోజే—మైత్రే యికీ, ఆయనకూ జరిగిన సంభాషణ కూడా రహస్యంగా విన్నాను. ఆయన వ్యక్తిగా కూడా ఎంత ఎత్తుకు ఎదిగిపోయారో నాకిప్పు డర్థమయింది' అన్నది వదిన — ఇప్పటికే ముందు. మైత్రేయి ఎవరు అని అడిగాను— తెలియక.

ఇంతలో కారు కదిలింది.

సమాధానం వదిన దగ్గరే ఉండిపోయింది.

ఆ మాటలకు అర్థం నాకు బోధపడ లేదు.

వదినకు నా నమస్సులు అందించండి. ఉంటాను.

—నీ చెల్లెలు
సైలజాల."

ఉత్తరం చదివి, ఒకసారి తృప్తిగా గాలి పీల్చాను.

గుంటూరు నుంచి రాగానే భాను ఎందు కింతగా మారిపోయిందో అర్థమయింది.

"మీరు మంచి కథలూ, నవలలూ ఇలాగే వ్రాస్తుండాలి" అని భాను ఎందుకన్నదో ఇప్ప టికి గాని గ్రహించలేక పోయాను. భాను గుంటూరు ప్రయాణం, మైత్రేయి ప్రవేశం— ఇవి రెండూ భాను బతుకులో ఒక మంచి మలుపునే సృష్టించినందుకు నన్ను నేను అభినందించు కొన్నాను.

ఆనందంతో హృదయం ఉక్కిరిబిక్కిరయింది.

గదిలోకి వెళ్ళి చూశాను —

భాను మంచం మీద పడుకొని, వారపత్రికలో నేను వ్రాసిన కథ 'అపార్థాల నీడల్లో ఆణిముత్యాలు' దీక్షగా చదువుతూంది. ★